# MOU with Element42 Management Solutions Pvt Ltd for Microchip Enabled Certificates

తేది: 29.01.2020

ద్రావిడ విశ్వవిద్యాలయంలో యుజి, పిజి, ఎం.ఫిల్, పిహెచ్.డి సర్టిఫికేట్ల జారీకి అత్యంత బద్రత కలిగిన మైక్రోచిప్ ఆధారిత నమూనాలను ఎంపిక చేసి దేశంలో పెక్కు విద్యా సంస్థలతోనూ, యూనివర్శిటీలతోనూ కలసి పనిచేస్తున్న ఎలిమెంట్ 42, మేనేజిమెంట్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, బెంగళూరు వారితో ఎమ్వోయూ ఒప్పందం చేసుకున్నారు. మంగళవారం వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య జి.లోకనాథరెడ్డి సమక్షంలో ఎలిమెంట్ 42 సంస్థ ప్రతినిధులతో ఎంవోయూ కుదర్చుకున్నారు. ఈ టెండరు ప్రాసెస్‌ను 5 నెలల్లోనే తుది రూపానికి తీసుకొచ్చి ఈ మార్చి నెల నుంచి అమల్లోకి తీసుకొస్తున్నారు. ఈ సర్టిఫికేట్‌కు ఉన్న ఒక విశేష లక్షణం ఏమంటే ప్రపంచంలో ఎక్కడ నుండి అయినా, యూనివర్శిటీ వెబ్‌సైట్‌కి వెళ్ళి మొబైల్ ఫోన్‌తోనైనా దీని మీద స్కాన్ చేస్తే అది ఒరిజినలా, నకిలీదా లేక రెండవసారి విడుదల అయినదా అన్న విషయాన్ని కూడా తెలియజేస్తుంది. కంప్యూటర్‌లో కూడా వీటిని పరిశీలించుకోవచ్చు. విద్యార్థులకు ఈ కొత్త నమూనా మార్కులు, స్నాతకోత్తర ప్రమాణ పత్రాలను ఇక మీదట వీటిపై ముద్రించి ఇస్తారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అనురాధ, పరీక్షల విభాగాధిపతి డా.నాగేశ్వరరావు, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య శ్రీనివాసకుమార్, సంస్థ డైరెక్టర్ మహేష్ కుమార్, రీజనల్ హెడ్ శ్రీనివాస తదితరులు పాల్గొన్నారు.



